GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 సంచిక : 364 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ ఆదివారం 13.07.2025 పేజీలు : 3

## అనురాగ్ యూనివర్సిటీలో ప్రమాదం

**టీ మీడియా,జులై12,మేడ్చల్:**




బీఆర్ఎస్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ యూనివర్సిటీలో) ఇవాళ(శనివారం) ప్రమాదం జరిగింది. పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్లాబ్ కూలి నలుగురు కూలీలకు గాయాలయ్యాయి. వెంటనే ఎ ా రి ని స్థానికఆస్పత్రికితరలించారు.ఇద్దరి కూలీల పరిస్థితి విషమంగా ఉండటంతో ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. ఎఫ్‌టీఎల్‌లో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్నారని గతంలో అనురాగ్ యూనివర్సిటీపై పలువురు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మీడియాను కూడా యూనివర్సిటీ సిబ్బంది లోపలికి అనుమతించలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలీల కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు ఆస్పత్రికి చేరుకున్నారు. ఈ ఘటనకి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మీ ఆస్తి పత్రాలు... పోయాయా?



- అధికారికంగా సర్టిఫైడ్ కాపీ
- దరఖాస్తు చేసిన 24 గంటల్లోనే

**టీ మీడియా,జులై12,హైదరాబాద్:**

ఖాళీ స్థలాలు, గృహాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు పోగొట్టుకుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారికంగా సర్టిఫైడ్ కాపీ(సీసీ)ని అందిస్తుంది. ఈ ధ్రువీకరణ పొందిన దస్తావేజులకు ఒరిజినల్ పత్రాలతో సమానంగా గుర్తింపు ఉంటుంది. దీనిపై అవగాహన లేకపోవడంతో ఎంతో మంది మానసిక అవేదన చెందుతుంటారు. అటువంటి కష్టాలు పడకుండా ఏం చేయాలో ఈ స్టోరీలో తెలుసుకుందామా?

### ఆమోద ముద్రతో

ఏదైనా కారణంతో మన ఒరిజినల్ దస్తావేజులు పోగొట్టుకున్నప్పుడు సంబంధించిన నకలు పత్రాలు ఉన్నప్పటికీ వాటికి అధికారికంగా ధ్రువీకరణ ఉండదు. సదరు వ్యక్తి ఆస్తులను అమ్మేటప్పుడు కొనుగోలుదారులు కూడా వాటిని విశ్వసించరు. ఏదైనా న్యాయపరమైన చిక్కులు తలెత్తినప్పుడూ నకలు పత్రాలను న్యాయస్థానాలు పరిగణనలోకి తీసుకోవు. మన వద్ద ఒరిజినల్ పత్రాలు ఉన్నా సర్టిఫైడ్ కాపీలను మాత్రమే కోర్టులకు సమర్పించాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ టైంలో ప్రతి దస్తావేజును స్కానింగ్ చేసి స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ సర్వర్‌లో భద్రంగా ఉంచుతారు. సర్టిఫైడ్ కాపీ కోసం అప్లై చేసుకున్నప్పుడు వాటి నకలు పత్రాలను ఆ శాఖ ఆమోద ముద్రతో ధ్రువీకరిస్తుంది. దీంతో సదరు పత్రాలకు ఒరిజినల్ వాటికి సమానం అయిన గుర్తింపుతో పాటు చట్టబద్ధత ఉంటుంది. దీన్నే రిజిస్ట్రేషన్ శాఖ పరిభాషలో సీసీ కాపీగా అంటారు.

### సర్టిఫైడ్ కాపీని ఎలా పొందాలంటే?

ఒరిజినల్ దస్తావేజులకు ప్రత్యామ్నాయంగా సర్టిఫైడ్ కాపీని ఎప్పుడైనా ఎన్నిసార్లైనా తీసుకునే అవకాశం ఉంద. మీ సేవా కేంద్రం లేదా సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్? ద్వారా తీసుకోవచ్చు. మీ సేవలో రూ.510, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్?లో దరఖాస్తుకు రూ.50 స్టాంపు పేపర్?ను జతచేయాలి. ఆస్తికి సంబంధించిన దస్తావేజు సంఖ్య (డాక్యుమెంట్ నంబరు), రిజిస్ట్రేషన్ జరిగిన సంవత్సరం, హద్దులు, విస్తీర్ణంతో పాటు దరఖాస్తుదారుడి డిటైల్స్? తెలపాల్సి ఉంటుంది. ప్రాపర్టీకి సంబంధించిన వివరాలు సక్రమంగా లేకపోయినా డాక్యుమెంట్ నంబరు, రిజిస్ట్రేషన్ జరిగిన సంవత్సరం కచ్చితంగా నమోదు చేయాలి. ఈ ప్రక్రియ పూర్తైన ఒక్కరోజులో అధికారికంగా ధ్రువీకరించిన సర్టిఫైడ్ కాపీ మనకు ఇస్తారు.

### అమ్మే హక్కులు ఎప్పుడు వస్తాయంటే?

సీసీ కాపీతో సదరు ఆస్తులను అమ్మే అధికారం ఓనర్?కి పూర్తి స్థాయిలో రాదు. కొందరు మోసగాళ్లు ఒరిజినల్ పత్రాలను తనఖా పెట్టి సీసీ కాపీతో ఆస్తులను అమ్మే ప్రమాదం ఉంది. దీంతో పోలీసు ఎఫ్ఐఆర్ తప్పనిసరి చేశారు. ఒరిజినల్ దస్తావేజులు పోయిన వెంటనే మీ సేవా కేంద్రాల ద్వారా తమ ఆస్తి పత్రాలు ఎక్కడ, ఎలా పోయాయి అనే వివరాలను పోలీసు శాఖకు సమాచారం అందించాలి. నిర్ణీత రుసుం చెల్లించిన తరువాత గడువులోపు ఆ విషయంపై పోలీసులు విచారణ చేసి ధ్రువీకరిస్తారు. అనంతరం మీ సేవా ద్వారా పోలీసు ఎఫ్ఐఆర్ పత్రం ఇస్తారు. ఎఫ్ఐఆర్, సీసీ పత్రాలతో సదరు ఓనర్ ఆస్తులను అమ్మే హక్కులు పొందుతారు. 2008 సంవత్సరం నుంచి జరిగిన రిజిస్ట్రేషన్లకు మాత్రమే సర్టిఫైడ్ కాపీని మీ సేవ కేంద్రం ద్వారా పొందే అవకాశం ఉంది. అంతకంటే ముందు లావాదేవీలకు సంబంధించినవి కావాలని అనుకుంటే మాత్రం స్థానిక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో దరఖాస్తు సమర్పించి పొందాల్సి ఉంటుంది.

## పామాయిల్ రైతులకు రహదారులు

### మంత్రితుమ్మల నాగేశ్వరరావు



**టీ మీడియా జూలై 12 ,కొణిజర్ల :**

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామం లో గోద్రెజ్ ఆగ్రో వెట్ మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన రైతు సదస్సులో రాష్ట్ర మంత్రి తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. .కొణిజర్ల మండలంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం అభినందనీయం అని.వచ్చే నవంబర్ కల్లా ఫ్యాక్టరీని పూర్తి చేసి రైతులకు ఉపయోగపడే విధంగా కంపెనీ యాజమాన్యం కృషి చేయాలని ఆదేశించారు. పామాయిల్ సాగు చేసే రైతులకు రహదారులు సైతం నిర్మిస్తాం అని రైతులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని రైతులు సంక్షేమం కోసమే ఒక లక్ష 5 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో సాగు చేసిన వరి పంటలకు ప్రస్తుతం సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా సాగునీరు అందిస్తాం అని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ , కలెక్టర్ అనుదీప్ ,గోద్రెజ్ కంపెనీ మేనేజర్ వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు బాధితులకు డయాలసిస్..

2లో..

## టీటీడీలో అన్య మతస్థులున్నారు

### విచారణ కొనసాగుతోంది: మంత్రి ఆనం

**టీ మీడియా, జులై 12,తిరుమల:**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి తిరుమలలో టీటీడీ, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో పాటు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ శ్యామలరావు , ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీటీడీలో ఉన్న అపరిష్కృత సమస్యలతో పాటు పలు అంశాలపై చర్చలు జరిపారు. ఈ మేరకు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఆనం మీడియాకు వెల్లడించారు. టీటీడీ ఛైర్మన్, ఈఓ, ఇతర అధికారులతో కలిసి సమీక్ష చేశామని ఆయన చెప్పారు.గతంలో సీఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్షలో ఆలయాలకు చెందిన కొన్ని సమస్యలు వచ్చాయని ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయా సమస్యలపై చర్చించి రావాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ఇవాళ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. 9 శాతం కామన్‌గుడ్ ఫండ్ టీటీడీ నుంచి తీసుకోవాలని నిబంధనలు ఉన్నట్లు వివరించారు. గతంలో 5 శాతం ఉన్న దాన్ని 9 శాతానికి పెంచామని వెల్లడించారు.నిరుద్యోగులుగా ఉన్న అర్చకులకు భృతి ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పినట్లు



ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. ఈ మేరకు రాష్ట్రంలో 590 మంది వేదపండితులు నిరుద్యోగులుగా ఉన్నారని చెప్పారు. వారికి రూ.3000లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అదేవిధంగా టీటీడీ కాలేజ్, పాఠశాలల్లో 192 పోస్టుల భర్తీపై చర్చించినట్లు వివరించారు. మరోవైపు శ్రీవాణి ట్రస్టు నిధులపై నిర్ణయం తీసుకుంటామని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చెప్పిందన్నారు. దుర్గగుడికి మరో రోడ్డు వేసేందుకు టీటీడీ సహకారం కావాలని ఆనం రామనారాయణరెడ్డి కోరారు.

### విచారణ కొనసాగుతోంది

తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్య మతస్థులు ఉన్నారన్నది వాస్తవమని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్థులు ఉన్నారని ఇటీవల బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారని చెప్పారు. ఆయన వ్యాఖ్యల నేపథ్యంలో విచారణ కొనసాగుతోందని ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.అంతకుముందు ఆనం రామనారాయణరెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో మంత్రికి పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఛైర్మన్ బీఆర్ నాయుడు స్వామి వారి శేషవస్త్రంతో ఆయన్ని సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## కారు డ్రైవర్‌ను చంపి కాల్వలో పడేశారు?

3లో..

# మెగా 'మాయ'గాళ్ళు

## రెట్టింపు లాభాలని ప్రచారం

### - విలాసవంత జీవితం గడుపుతున్నట్టు బిల్డప్

**టి మీడియా,జులై 12,ప్రత్యేక ప్రతినిధి::**



-"మేటప్లస్ "మోసం




భాదితుల స్లిప్










కాలనీలో ఉంటాడు. ఖరీదైన కార్లలో తిరుగుతాడు. ఆర్భాటంతో ఎప్పుడూ పదిమంది వెంట ఉంటారు. ఏ పండుగ జరిగినా ఊరేగింపు నిర్వహించినా చందాలు ఇస్తాడు. ఇది అంతా బయటకు కనిపించే ఓ దర్పం మాత్రమే. ఈ నమ్మకాన్నే ఆదాయాన్ని మలచుకునేందుకు చేసే ప్రయత్నం అని గుర్తించేలోపు రూ.కోట్లు కాజేసి ముఖం చాటేస్తాడు. ఇదీ తెలుగు స్టేట్స్ లో మాయగాళ్ల కొత్త ట్రెండ్.

### గొలుసుకట్టు మోసాలు

విదేశీ కంపెనీలు, స్టాక్ మార్కెట్, స్థిరాస్తి రంగం అన్నింటా తామే అంటూ మాటలతో మభ్యపెడుతూ అమాయకులను నిండా ముంచుతున్నారు. తాజాగా మలక్‌పేటకు చెందిన ఇద్దరు మిత్రులు, తమ బిజినెస్?లో పెట్టుబడి పెడితే ఊహించని లాభాలు వస్తాయంటూ స్థానికంగా ఊదరగొట్టి రూ.50 కోట్ల మేర వసూలు చేశారు. మూడు సంవత్సరాలు సాగిన ఈ దొంగాట సీసీఎస్ పోలీసుల రంగ ప్రవేశంతో వెలుగుచూసింది. ఇదే తరహాలో గొలుసుకట్టు మోసాలకు వేలాది మంది బలి అవుతున్నట్టు పోలీసులు గుర్తించారు.ఖమ్మం కేంద్రం గా తెలుగు రాష్ట్ర లు తో పాటు,కర్ణాటక,మహారాష్ట్ర,గోవా తో పాటు పలు రాష్ట్రాల తో ఒక వెబ్ లింక్ ద్వారా మేట ప్లస్ పేరుతో చేసిన 100ల కోట్ల మోసం,విజయ వాడలో అధిత్య,హైదరాబాద్ లో ఇలా జరిగిన,జరుగుతున్న మోసాలు నిదర్శనం గా ఉన్నాయి. ఉన్నత స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు బాధితులు గా ఉన్నారు.

### ఎలా మోసం చేస్తారంటే?

పెద్ద ఎత్తున కమీషన్ ఆశ చూపి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లతో ప్రచారం చేయిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆకట్టుకుంటున్నారు. ఉక్కు, బంగారం, స్టాక్ మార్కెట్, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో పెట్టుబడులతో రాత్రికి రాత్రే తలరాత మార్చుకోవచ్చని నమ్మబలుకుతున్నారు. ఖరీదైన హోటళ్లలో మీటింగ్ లు ఏర్పాటు చేస్తారు. తమ ఏజెంట్లనే సభ్యులుగా చూపుతున్నారు. ఇదంతా నిజం అని నమ్మి సభ్యులుగా చేరుతున్నారని ఓ పోలీస్ ఆఫీసర్ తెలిపారు. ఇప్పుడు బంగారం రేటు పెరగటంతో స్త్రీలను ఆకట్టుకునేందుకు గోల్డ్ స్కీమ్ పేరిట ఒక ముఠా నగదు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. బాధితులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.




### లాభాల వల

గత సంవత్సరం ఓ మోసగాడు వెల్‌నెస్ సెంటర్లలో సభ్యులుగా చేరమంటూ వందలాది మందితో పెట్టుబడులు పెట్టించాడు. లావాదేవీల్లో ఎక్కడా తన పేరు రాకుండా కుటుంబ సభ్యుల బ్యాంకు అకౌంట్? ఉపయోగించాడు. ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న నిందితుల్లో ఎక్కువ శాతం స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నవారే. విలాసవంతమైన జీవితం గడుపుతున్నట్టు అందరికి కనిపిస్తారు. సంస్థలో చేరిన సభ్యులకు 4,5 నెలలు చెప్పినట్టు కమీషన్, లాభాలు అకౌంట్?లో జమ చేస్తారు. నూతన సభ్యులను చేర్పించిన వారికి బోనస్‌గా రెట్టింపు కమీషన్ ఇచ్చి నమ్మకం కలిగిస్తారు. పెద్ద మొత్తంలో నగదు చేతికి వచ్చాక ముఖం చాటేస్తున్నారు. స్టార్ హోటల్‌లో సూట్‌రూమ్

అద్విక ట్రేడింగ్ కంపెనీ కేసులో విజయవాడలోని ప్రముఖ స్టార్ హోటల్‌లో ఓ సూట్ రూమ్‌ను ఏడాదిన్నర పాటు తనకిందే ఉంచుకున్నాడు. ప్రతి నెలా దీనికి రూ.3 లక్షలు చెల్లించేవాడు. బందరు రోడ్డులోని మరో ప్రముఖ హోటల్‌కూ తరచూ వెళ్లేవాడని దానికి కూడా పెద్దమొత్తంలో చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది. కంపెనీకి సలహాదారుగా నియమించుకున్న నాగలక్ష్మి అనే మహిళ గవ్వలు వేసి ఏఏ షేర్లలో పెట్టుబడి పెట్టాలో సలహా ఇచ్చేవారని సమాచారం. ఈమె భర్త బాలకృష్ణకు అద్విక ట్రేడింగ్‌ను ప్రమోట్ చేసేందుకు రూ.కోట్లలో చెల్లించినట్లు గుర్తించారు.

తద్వారా కంపెనీ డిపాజిట్లను ఈ ఏడాది చివరికి రూ.500 కోట్లకు తీసుకెళ్లాలని ఆదిత్య లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిసింది. 11 మంది డైరెక్టర్లకు ఒకచోట విల్లాలు నిర్మించి ఇచ్చేందుకు నిందితుడు ప్రణాళికలు వేసుకున్నాడు. ఇందుకోసం ఓ రియల్టర్‌తో వెంచర్ వేయించి రూ.2 కోట్లు చెల్లించాడు. అంతలో బోర్డు తిప్పేయడంతో ఇది ముందుకు వెళ్లలేదు.

### మేటప్లస్ పేరుతో

దుబాయ్ కీ చెందిన ఆన్ లైన్ ట్రేడింగ్ కంపెనీగా ప్రచారం చేసి,రు 10 లక్షలు పెట్టుబడి పెట్టిన వారికి దుబాయ్ ఎంజాయ్ టూర్ అంటూ ప్రచారం చేసారు. కుటుంబంతో గోవా చుట్టేయండి.. మళ్లొచ్చి రెండింతల నగదు పొందండి.. అంటూ మాయగాళ్లు రంగుల లోకం చూపించారు. మొదట్లో లాభం రావటంతో ఒకరిని చూసి మరొకరు గొలుసుకట్టు దందాలో కూరుకుపోయారు. కొద్ది రోజులకే నేరగాళ్ల అసలు రంగు బైటపడింది.లి... ఖమ్మం ముస్తఫా నగర్ కేంద్రం గా జరిగిన ఈ స్కామ్ తెలంగాణ,మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల కు విస్తరించింది. నవీన్,నజీర్ టీమ్. ఎజెంట్లు సబ్ ఎజెంట్లు ను పెట్టి వారిని గోవా,కేరళ ట్రీ ప్పులు వేయించి డబ్బులు గుంజేశారు

# నాసిరకం మాంసం

- అంటగడుతున్న వ్యాపారులు
- రు.15000ల పొట్టేలు రు.1800లకు విక్రయం

**టీ మీడియా, జులై 12, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాలో అదివారం వస్తే మాంసాహారం విక్రయించే దుకాణాలన్నీ కిటకిట లాడుతుంటాయి. మార్కెట్లో లక్షల రూపాయల వ్యాపారం సాగుతుంది.మనము ఇష్టమైన మాంసం తెచ్చుకుంటున్నాం. తింటున్నాం. కానీ అదెంత నాణ్యమైందో చూస్తున్నారా ? అది నిజంగా స్వచ్ఛమైందో లేదో సరి చూసుకుంటున్నారా? అయితే ప్రమాదంలో పడినట్టే ఇవాళ ఎక్కడ చూసినా కల్తీ మాంసం విక్రయం యథేచ్ఛగా కొనసాగుతోంది. అపరిశుభ్ర వాతావరణంలో పెరుగుతున్న కోళ్లు, మేకల్ని, గొర్రెలను, పొట్టేళ్లను అనారోగ్యంతో రోగం వచ్చిన వాటిని వధించి వాటినే అమ్ము తున్నారు. అవి కొని తెచ్చుకుని తిని ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. రెస్టారెంట్లు, హోటళ్లలోనూ ఇదే తంతు. యాజమాన్యాలపై పర్యవేక్షణ లేకపోవటం వల్ల నాసిరకం మాంసాన్నే వినియోగదారులకు విక్రయిస్తున్నారు. అప్పు డప్పుడూ అధికారులు వచ్చి తనిఖీ పేరుతో హడావుడి చేసినా తరువాత షరా మామూలే. ఈ నిర్లక్ష్యమే ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతోంది. ప్రజలకు మాత్రం స్వచ్ఛమైన మాంసం లభించటం లేదు. నిల దీయాల్సిన జిల్లా యంత్రాంగం నీళ్లు నములుతోంది. ప్రజలు ఉరుకు పరుగుల జీవితంలో ప్రశ్నించే ఓపిక లేక వదిలేస్తున్నారు. అందుకే కల్తీ



మాంస విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి.

**రోగాలు తెచ్చి పెడుతున్న మాంసాహారం**
వనపర్తి జిల్లాలో మాంసం విక్రయాలపై పర్యవేక్షణ లోపిస్తోంది. ఎక్కడ చూసినా వ్యాపార ధోరణితో ప్రజారోగ్యం గాలికొదిలేస్తున్నారు. కల్తీలు, నాణ్యత లేని మాంసం, కుళ్లిన సరకు వినియోగదారులకు అంటగడుతున్నారు. అనారోగ్యాల పాలు చేస్తున్నారు. కొవిడ్-19 నేపథ్యంలో పౌష్టికాహారం పట్ల శ్రద్ధ పెరిగింది. మాంసంతో పాటు చికెన్, కోడి గుడ్లకు డిమాండ్ పెరిగి పోయింది. పట్టణాల్లో నిబంధనలకి విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. పశు



సంవర్ధక శాఖ, పురపాలక సంఘాల కనుసన్నల్లో కొనసాగాల్సిన మాంసం విక్రయాలను పట్టించుకునే దిక్కే కరవైంది.

**యథేచ్ఛగా నకిలీ దందా**
మున్సిపాలిటీల్లో ప్రత్యేకంగా మాంసం మార్కెట్లు ఉండాలన్న నిబంధన అమలుకు నోచునోచుకోవడం లేదు. వ్యాపారులు ఇష్టారాజ్యంగా గొర్రెలు, మేకలు, పశువులను వధిస్తున్నారు. పట్టణాల్లో మాంసం విక్రయాలకు ఓ పద్ధతి లేకపోవడం వల్ల జమ్మి చెట్టు, పాత బజార్, గాంధీ చౌక్, మరేమ్మకుంట, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, రామాలయం,మరి కుంట, నాగవరం రోడ్డు, పానగల్ రోడ్డు మొదలైన ఎవరికి వారుగా దుకాణాలు తెరిచి మాంసం విక్రయిస్తున్నారు. జంతు వధశాల ఉన్నా కూడా రోడ్లపైనే గొర్రెలు, మేకలు పొట్టేలను వధిస్తున్నారు. వీధుల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తున్నారు. నాసిరకం, కల్తీ మాంసం విక్రయిస్తున్నారు. అనారోగ్యానికి గురైన గొర్రెలు, మేకలు, చనిపోయిన జీవాలను అమ్ముతున్నారు. అశుభ్ర వాతావరణంలో జంతువధ చేయడమే గాక, వేర్వేరు ప్రాంతాల నుంచి మృత, అనారోగ్యకర జంతువులను తీసుకొచ్చి, మార్కెట్లో అడ్డగోలుగా విక్రయిస్తుండం ఆందోళనకు తావిస్తోంది.

**15 వేలు విలువ చేసేది 1800 ల కువిక్రయం**
శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ లో దాదాపు 15 నుంచి 20,000 వేలు విలువ చేస్తే అనారోగ్యంతో ఉన్న పొట్టేలును అది తక్కువచేసేది 1800 వందలకు ఒకతను మాంసం విక్రయించే వ్యాపారికి విక్రయించాడు. ఇప్పుడు అతను దానిని ఆదివారం మార్కెట్లో కేజీ 800 విక్రయిస్తాడు. దాన్ని తీసుకొని తిన్న ప్రజలు అనారోగ్యం పాలు కావాల్సిందే. వారి వ్యక్తిగత స్వలాభం కొరకు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఇలాంటి మాంసం వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.



# తల్లిదండ్రులకు అవగాహన

**టీ మీడియా, జూలై 12, చిన్నంబావి:**
మండలంలోని వెలగొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దయెత్తున తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ఇంటి వద్ద సెల్ఫోన్, టీవీ, బైక్ ఉపయోగించకుండా నియంత్రించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు ఇంటి వద్ద కూడా చదువుకొనేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని తెలియచేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎపిసి ఛైర్మన్ ఇందిరమ్మ కొంతమంది దాతల సహకారంతో జులై 1వ తేదీ నుంచి సాయంత్రం 4-15 నుంచి 5-30 వరకు వాలంటీర్ ద్వారా విద్యార్థులకు ప్రత్యేకంగా పాఠశాల ఆవరణలో ఇంటిపని పూర్తి చేసుకొనే విధంగా ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసినందుకు ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయ బృందాన్ని తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్, కరుణాకర్ రెడ్డి, జ్యోతి, శ్రీదేవి, సుజాత, రాము, వెంకటయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆస్తి నష్టానికిఆర్థిక సహాయం

**టీ మీడియా,జులై 12,గోదావరిఖని :**
రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్ సీతానగర్ లో బుధవారం ఉదయం పైడిపల్లి రమేష్ ఇంట్లో గ్యాస్ లికేజ్ వలన జరిగిన ఆస్తి నష్టానికి,వారికి తక్షణ సహాయం కింద ఐదు వేల రూపాయలను(5000/- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశానుసారంకాంగ్రెస్ యువ నాయకుడు నెలికంటి రామ్ శనివారం వారి కుటుంబానికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లోడివిజన్ అధ్యక్షుడు పంజాల ఆంజనేయులు,మహిళా అధ్యక్షురాలు రజిత శ్రీనివాస్,మహిళా అధ్యక్షురాలు కనక లక్ష్మి, అధ్యక్షుడు ,బస్తీ వాసులు రాజయ్య, లింగమూర్తి,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## భర్తను నదిలోకి తోసేసిన భార్య..

- కాపాడిన స్థానికులు

**టీ మీడియా,జులై12,మహబూబ్‌నగర్ :**
సెల్ఫీ దిగుదామని నమ్మించి భర్తను భార్య నదిలోకి తోసేసిన ఘటన కర్ణాటక-తెలంగాణ సరిహద్దులో జరిగింది. రాయచూర్ జిల్లాకు చెందిన తాతప్పను అతడి భార్య కృష్ణానది వద్దకు తీసుకెళ్లింది. సెల్ఫీ దిగుదామని చెప్పి ఒక్కసారిగా నదిలోకి తోసేసింది. అతడు కొంతదూరం కొట్టుకుపోయి బండరాళ్ల వద్ద ఆగాడు. స్థానికులు గమనించి తాడుతో బయటకు లాగారు. అయితే భర్తే ప్రమాదవశాత్తు నదిలో పడిపోయాడని భార్య చెబుతుండటం గమనార్హం.



## స్పెషల్ మెగా ఆధార్ క్యాంప్

- ఆర్డీవో దామోదర్ రావు

**టి మీడియా, జూలై 12,భద్రాచలం:**
ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ఈనెల 14, 15, 16 తేదీలలో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెగా ఆధార్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు మండలాల ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్నవారు, కొత్త సమాచారం జత చేయాలని అనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## విద్యాభివృద్ధి విద్యార్థుల భవిష్యత్తు

- దయానంద్ ముదిరాజ్

**టీ మీడియా, జులై 12, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో దయానంద్ ముదిరాజ్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల ను సందర్శించారు. సుమారు 100 మంది విద్యార్థులు ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్నారు నాలుగు వాష్ రూమ్స్ ఆరు బయట స్నానాలతో విద్యార్థుల ఇబ్బంది.కనీసం ఆడుకోవడాని క్రీడా ప్రాంగణం కూడా లేదని విద్యార్థులు వాపోయారు. బాలల భవిష్యత్తు దేశ భవిష్యత్తు,దేశాభివృద్ధి ప్రభుత్వం అధికారుల పై ఉందని గుర్తు చేశారు.





## కార్యకర్తలకు అండగా ఉండే పొంగులేటి

**ఆత్మ కమిటీ ఛైర్మన్ చావా శివరామకృష్ణ**

**టీ మీడియా, జులై 12 ,పాలేరు పతినిధి:**తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ చేరిన కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు,కార్యకర్తల కష్ట కాలంలో అండగా ఉండే నాయకుడు తెలంగాణ రాష్ట్రరెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ అన్నారు బిఆర్ఎస్ కి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డబ్బులు శాశ్వతం కాదని,ప్రజల గుండెల్లో చోటు సంపాదించడమే కొండంత బలం అని ఆయన అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనన్న నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు.కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న జనరంజక పాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు..బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు సామ శ్రీనివాస రెడ్డి,మద్ది మోహన్ రెడ్డి,మద్ది రాజిరెడ్డి,ఎల్ఐసి శ్రీనివాస రెడ్డి, సామ చెన్నారెడ్డి,మరికొన్ని కుటుంబాలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంధ్ర గోపాలరావు,యువజన కాంగ్రెస్ నాయకులు మందుల రాజీవ్,గుండాల నాగరాజు,సామ మసిరెడ్డి,గుండాల మల్లయ్య,పేర్ల నాగయ్య,గుండాల సైదులు,పేర్ల బక్కయ్య,రంగాపురం వీరన్న,మందుల నాగయ్య,వెంకన్న,చంద్రారెడ్డి, నర్సిరెడ్డి,రామిరెడ్డి,సైదులు, పాల్గొన్నారు.

# కారు డ్రైవర్‌ను చంపి కాల్వలో పడేశారు?

- నిందితుల్లో జనసేన నాయకురాలు

**టి మీడియా,జూలై 12,చెన్నై:**
శ్రీ కాళహస్తికి చెందిన కారు డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య కేసు మిస్టరీ వీడింది. ఇటీవలే చెన్నై సమీపంలో రాయుడి మృతదేహం లభ్యమైంది. ఈ కేసులో అయిదుమందిని చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ ఛార్జి వినుత కోటా, ఆమె భర్త చంద్రబాబుతో పాటుగా మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.యువకుడి హత్య గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. వినుత, ఆమె భర్త చంద్రబాబుతో పాటు నిందితులను శ్రీకాళహస్తి తీసుకొచ్చి పోలీసులు అన్నీ కోణాల్లోనూ విచారణ జరుపుతున్నట్లు సమాచారం. శ్రీనివాసులు అలియాస్ రాయుడు గతంలో వినుత వద్ద కారు డ్రైవర్ గా, పీఏగా కూడా పనిచేశాడు. రెండు వారాల కిందటే అతన్ని ఆమె విధుల నుంచి తొలగించినట్లుగా సమాచారం.2019 నాటి ఎన్నికల్లో వినూత శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేశారు గానీ విజయం సాధించలేకపోయారు.



కనీసం పోటీ ఇవ్వలేకపోయారు. నాటి ఎన్నికల్లో ఆమెకు పోల్ అయిన ఓట్లు 5,274 మాత్రమే. ఆ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఘన విజయం సాధించింది.38 వేలకు పైగా ఓట్ల తేడాతో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి.. టీడీపీకి చెందిన బొజ్జల సుధీర్ రెడ్డిని ఓడించారు. 2024 ఎన్నికల్లో వినూత పోటీకి దూరం అయ్యారు. పొత్తులో భాగంగా ఈ నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీకి కేటాయించింది జనసేన. టీడీపీ అభ్యర్థిగా బొజ్జల సుధీర్ రెడ్డి ఇక్కడ విజయం సాధించారు.ఎన్నికల్లో పోటీకి దూరమైనప్పటికీ వినూత రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటోన్నారు. తెలుగుదేశం- జనసేన-భారతీయ జనతా పార్టీ కూటమి ప్రభుత్వ కార్యకలాపాల్లో తరచూ పాల్గొంటోన్నారు. ఈ పరిస్థితుల్లో కారు డ్రైవర్ హత్య కేసులో ఆమె అరెస్ట్ కావడం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది.చెన్నై మింట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కూవం నదిలో మూడు రోజుల క్రితం ఓ గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానిక పోలీసులు గుర్తించారు. మృతుడి చేతి మీద జనసేన సింబల్తో పాటు వినుత పేరు ఉండడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో ఈ నెల 8వ తేదీన రాయుడిని హత్య చేసి నదిలో పడేసినట్లుగా తెలుస్తోంది.

**హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.**
రాయుడు అలియాస్ శ్రీనివాసులు తమకు ద్రోహం చేసినందున అతన్ని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు కిందటి నెల 21వ తేదీన కోట వినూత వెల్లడించారు. అతనికి, తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఇప్పుడు రాయుడు హత్యకు గురి కావడం, చెన్నై సమీపంలో అతని మృతదేశం లభించడం సంచలనంగా మారింది

## వెలగని వీధి లైట్లు

- పట్టించుకొని అధికారులు

**టీ మీడియా, జూలై 12, చిన్నంబావి:**
చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమరుర్ గ్రామంలో గత 10 రోజుల నుండి విదిలైట్లు వెలగడం లేదు అనే గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామ ప్రజలు ఎంపీడీవో గారి దృష్టికి మరియు ఎంపీఓ గారి దృష్టికి మరియు పంచాయతీ సెక్రెటరీ గారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. అయినా కూడా పంచాయతీ సెక్రెటరీ స్పందించడం లేదు. రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీ లేనందున అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ గారికి చిన్నమారుర్ గ్రామాన్ని ఇన్చార్జిగా విధులు నిర్వహించే విధంగా ఆర్డర్స్ ఇచ్చారు. అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ చిన్నమారుర్ గ్రామానికి వచ్చి విధులు నిర్వహించలేని పరిస్థితి, గ్రామ సమస్యలు పట్టించుకోలేని పరిస్థితి. ఈ విషయంపై ప్రజలు పంచాయతీ సెక్రెటరీ గారిని అడుగుతే ఒక గ్రామానికే విధులు నిర్వహించడం చాలా కష్టం అవుతున్న తరుణంలో రెండు గ్రామాలకు విధులు ఎలా నిర్వహించాలి ఎలా న్యాయం చేయాలి అని సమాధానం చెప్పడం జరుగుతుంది. గ్రామపంచాయతీలో ఎలాంటి నిధులు లేకపోవడం చేత ఎలాంటి కార్యక్రమాలు చేయలేకపోతున్నాము అని పంచాయతీ సెక్రెటరీ చెప్పడం జరుగుతుంది. గ్రామంలోన బ్లీచింగ్ పౌడర్ సమస్య, పారిశుద్ధ్య సమస్య, వీధిలైట్ల సమస్య ఇలా చాలా సమస్యలు కుంటుపడిపోయాయి. చిన్నమారుర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీ నీ కేటాయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీ గ్రామంలో ప్రతిరోజు విధులు నిర్వహిస్తే గ్రామంలోని కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పై పై అధికారుల దృష్టికి తీసుకుపోయి తక్షణమే రెగ్యులర్ పంచాయతీ సెక్రెటరీ చిన్నమారుర్ గ్రామపంచాయతీకి ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇది వర్షాకాలం అదే విదంగా జూరాల నీళ్లు గ్రామం లోకి వస్తున్నాయి. గ్రామం మొత్తం చిత్తడి ఎక్కువగా, బురదగా ఉంటుంది. ఇళ్ల మధ్యలోకి తెల్లు, పాములు గ్రామంలోకి వస్తున్నాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టించు కోవడం లేదు కాబట్టి పై అధికారులు స్పందించి వీధి లైట్లు త్వరగా వెలిగే విదంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామ ప్రజలు. ప్రస్తుతము వర్షాకాలము కాబట్టి గ్రామ ప్రజలకు ఎలాంటి అంటు వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, వంటి జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి నిలువ గుంతల్లో బ్లీచింగ్ పౌడర్, సున్నం కలపాలని, గ్రామంలోని పిచ్చి మొక్కలు, కంప చెట్లు, తొలగించాలని గ్రామ ప్రజలు అధికారులనుకోరుచున్నారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామంలో ఉన్న పారిశుద్ధ్యం పై, తాగునీటి పై, వీధిలైట్ల పై, అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## మేన్స్ వెర్ ప్రారంభోత్సవం

**టి మీడియా, జులై 12,-పెబ్బేరు :**పట్టణ కేంద్రం లో నూతన బ్రాండెడ్ ప్రైమ్ క్లబ్ మెన్స్ వెర్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైమ్ క్లబ్ యాజమానులు శివ కుమార్, పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ అమెర్, జనరల్ సెక్రెటరీ మస్తాన్,ఫిరోజ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేల కనుసన్న ల్లోనే లబ్ధిదారుల ఎంపిక

- ట్రైబల్ సొసైటీలను మోసం చేస్తున్న ఇసుక మాఫియా
- బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**టి మీడియా, జులై 12, పినపాక ప్రతినిధి:**పినపాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు అసలైన లబ్దిదారులకు ఇవ్వకుండా, పైరవీలు చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆన్నారు. శనివారం ఆయన స్థానిక స్నేహ గార్డెన్స్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇండ్లల్లో కేంద్ర ప్రభుత్వం వాటాలో 40 శాతం కోటా మాత్రమే ఎమ్యెల్యే లకు కేటాయించగా, పూర్తిగా వారి కనుసన్నల్లోనే లబ్దిదారులను ఎంపిక చేసుకుంటున్నారని అన్నారు. పినపాక నియోజకవర్గంలో ఇసుక మాఫియా ట్రైబల్ సొసైటీ లోని సభ్యులను మోసం చేస్తూ, వారి అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్న రైజింగ్ కాంట్రాక్టర్లు, వారికి వత్తాసు పలికే అధికారుల చేస్తున్న అక్రమాలపై త్వరలో జాతీయ ట్రైబల్ కమిషన్ పిర్యాదు చేస్తామన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పై చేసిన అనుచిత వ్యాఖ్యల పై మాట్లాడుతూ, బీజేపీ పార్టీ, కాంగ్రెస్ లా కుటుంబ పార్టీ కాదని, కోట్లాది రూపాయలు ఇచ్చి పార్టీలో పదవులు కొనుక్కోవాల్సిన అవసరంలేదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నుండి కష్టపడి, న్యాయవాది వృత్తిలో ఉన్నత శిఖరాలు అధిరోహించి బీజేపీ పార్టీ సిద్ధాంత పరంగా బూత్ అధ్యక్షుడి నుండి జాతీయ అధ్యక్షుడి వరకు ఒకే రకమైన ఎన్నిక ద్వారా నియామకం జరుగుతుందన్నారు. అంతే కానీ తండ్రుల వారసత్వ రాజకీయాలను అడ్డుపెట్టుకొని పైకి వచ్చిన వ్యక్తి కాదని అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, మండల అధ్యక్షులు పట్టా భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు, శివప్రసాద్, సాయి, జిల్లా నాయకులు కామసాని వీర మధుసూదన్, కుంజా రామకృష్ణ, మీసాల దుర్గా రావు, బొగే చందర్ రావు, ముత్యాల వెంకటేశ్వర్లు,లింగంపల్లి రమేష్, కంపెర్ల సాంబశివరావు, పల్లపు కిషోర్ బాబు, ఏనిక రామచంద్రయ్య పాల్గొన్నారు.



# వడ్డీ వ్యాపారి వేధింపులకు వ్యక్తి బలి

- పార్వతీపురం మన్యంలో..

**టి మీడియా, జులై 12,-మన్యం జిల్లా:**ఫైనాన్స్ వ్యాపారుల వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఫైనాన్సియర్స్ అరాచకాలకు మన్యం జిల్లాలో ఓ వ్యాపారి బలయ్యాడు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలో చోటుచేసుకున్న హృదయవిధారక ఘటన అందరినీ కలిచివేస్తుంది. స్నేహితుడు చేతిలో మోసపోవడంతో పాటు ఆర్థిక వేధింపులు తట్టుకోలేక వ్యాపారి ఇందూరి నాగభూషణరావు(63) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాలూరు పట్టణంలోని తెలగవీధిలో నివసిస్తున్న నాగభూషణరావుకు భార్య పద్మావతి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈయన సుమారు 32ఏళ్ల క్రితం గురివినాయుడుపేట నుంచి సాలూరుకు వలస వచ్చి మామిడిపల్లి జంక్షన్‌లో ఎలక్ట్రికల్ షాప్ పెట్టాడు. అయితే నాగభూషణరావు అకస్మాత్తుగా తన షాప్‌లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు ఒక ఆడియో కూడా రిలీజ్ చేశాడు. ఆ ఆడియోలో అతడు సంచలన విషయాలను వెల్లడించాడు.



నాగుభూషణరావు తన వ్యాపార అవసరాల కోసం డబ్బివీధికి చెందిన వడ్డీ వ్యాపారి డబ్బీ కృష్ణారావు వద్ద 40 లక్షలు అప్పు తీసుకున్నాడు. అయితే ఆ డబ్బును తిరిగి చెల్లించలేకపోవడంతో నాగభూషణరావుకు చెందిన కోటి విలువైన ఎలక్ట్రికల్ షాపును కేవలం 75 లక్షలకు డబ్బీ కృష్ణారావు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అప్పు మినహాయిస్తే మిగిలిన 35 లక్షలలో 10 లక్షలు మాత్రమే చెల్లించాడు. ఆ తర్వాత తాను రిజిస్ట్రేషన్ చేయించుకున్న షాపును నాగభూషణరావుకే నెలకు రూ.20 వేల అద్దె ప్రాతిపదికన ఇచ్చాడు. అంతేకాకుండా నాగభూషణ రావుకు ఇచ్చిన 10 లక్షలను అప్పుగా చూపించి.. దానిపై నెలకు పది వేల వడ్డీ వసూలు చేస్తున్నాడు. అయితే తన షాప్ అమ్మిన తరువాత తనకు ఇవ్వాల్సిన 35 లక్షలు ఇవ్వాలని ప్రాధేయపడ్డా ఇవ్వకపోగా అద్దె, వడ్డీ రూపంలో తిరిగి ప్రతినెల రూ.30వేల రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నాడు.

నాగభూషణరావుకు ఇంకా బయట అప్పులు కూడా ఉన్నాయి. దీంతో తాను చనిపోతే తన కుటుంబానికి కొంత మేలు జరుగుతుందని భావించి.. తనకు జరిగిన అన్యాయాన్ని వాయిస్ రికార్డ్ చేశాడు. నాగభూషణరావు తన ఆడియో రికార్డింగ్‌లో కృష్ణారావు తన డబ్బును తనకే అప్పుగా ఇచ్చి వడ్డీ వసూలు చేస్తూ ఆర్థికంగా కష్టాల్లోకి నెట్టాడని.. ఈ మోసాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానని పేర్కొన్నాడు. ఈ ఆడియోను కృష్ణారావుతో పాటు తనకు న్యాయం చేయాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వాట్సాప్ చేశాడు. అంతేకాకుండా రాతపూర్వకంగా తనకు జరిగిన అన్యాయాన్ని లేఖలో రాసి జేబులో పెట్టుకొని తన ఎలక్ట్రికల్ షాప్‌లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జిల్లాలో సంచలనంగా మారింది. నాగుభూషణ రావు మృతి పై పోలీసులు కేసు నమోదు చేశారు.

నాగభూషణరావు మృతితో వడ్డీ వ్యాపారి కృష్ణారావు తీరుపై స్థానికంగా విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో డబ్బి కృష్ణారావును కాపాడేందుకు పలువురు పెద్దలు రంగప్రవేశం చేసి బాధితుడి కుటుంబంతో చర్చలు జరిపారు. పోయిన మనిషి ఎలా పోయాడు, ఉన్న మీరైనా బాగుండాలి కదా అని నాలుగు వైరాగ్యంతో కూడిన పదాలు అల్లి రాజీ కుదిర్చినట్లు తెలుస్తుంది. తనకు ముప్పై ఐదు లక్షలు రావాలని నాగుభూషణ రావు తన ఆడియో రికార్డులో స్పష్టంగా చెప్తుంటే పెద్దమనుషులు మాత్రం 18 లక్షలకు రాజీ కుదిర్చినట్లు విశ్వసనీయ సమాచారం. 18 లక్షల నగదు సెటిల్‌మెంట్‌తో కృష్ణారావుకు సంబంధం లేనట్లు కుటుంబసభ్యుల ద్వారా కేసు ప్రక్కదోవ పట్టించారు. జరిగిన వ్యవహారం రాతపూర్వకంగా మరణ వాంగ్మూలం రాసినా పోలీసులు వాటిని మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తేల్చేశారు. ఇదే వ్యవహారంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మనిషి చావుకి విలువ లేదా? ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పించకపోగా కేసును పోలీసులే తప్పుదోవ పట్టిస్తారా? అని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. వడ్డీ వ్యాపారుల ఆరాచకాలపై పోలీసులు దృష్టి సారించాలని.. ఇతర కుటుంబాలకు అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.